ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -158 పేజీలు - 04 వెల - 04/- శుక్రవారం17 జులై 2026

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

## పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష


**భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం**

**ప్రతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్**

**నిరర్ధకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం**

**మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు**

**పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల**



**అమరావతి, జూలై 16 ఆంధ్ర ప్రగతి**

భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.**మిగతా 2లో...**

## పట్టాలెక్కనున్న తొలి హైడ్రోజన్ రైలు

**నేడు జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి**

దేశంలో తొట్టతొలి హైడ్రోజన్ రైలు పట్టాలెక్కనున్నది. హర్యానాలోని జింద్ నుంచి ఆ రైలు ప్రారంభంకానున్నది. ప్రధాని మోదీ నేడు ఆ కొత్త రైలుకు పచ్చజెండా ఊపనున్నారు. హైడ్రోజన్ రైలు భారతీయ రైల్వే చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించనున్నది**మిగతా 2లో...**

## అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు



**కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్**

**జగన్ అధ్యక్షతన వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం**

**ప్రభుత్వ భూములను దోచిపెడుతున్నారని మండిపాటు**

**అమరావతిలో చదరపు అడుగుకు రూ. 20 వేలకు పైగా ఖర్చు చూపిస్తున్నారని ఆరోపణ**

**ప్రతి రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని విమర్శ**

**అమరావతి, జూలై 16 ఆంధ్ర ప్రగతి**

వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్పీ పోస్టులను భర్తీ చేయడం**మిగతా 2లో...**

## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్**



**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల**మిగతా 2లో...**

## ఈ నెల 22న తల్లికి వందనం

**అమరావతి, జూలై 16 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఈ పథకం అమలు, మార్గదర్శకాల కోసం పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గురువారం జీవో నెం.15, జీవో నెం.16 జారీ చేశారు. ఈ పథకం కోసం రూ.10,120.78 కోట్లు **మిగతా 2లో...**




## ఆధ్యాత్మిక చింతన జీవితంలో భాగం కావాలి

**దేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత**

**అమరావతిలో రథయాత్ర నిర్వహించడం ముదావహం**

**రథయాత్రలో రథాన్ని లాగిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, పోలవరం పూర్తి చేస్తామని ప్రకటన**

**అమరావతి,జూలై16 ఆంధ్ర ప్రగతి**

భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం చంద్రబాబు, ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ప్రతిఏటా ఇక నుంచి జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి కార్యక్రమాన్ని అమరావతిలోనూ చేపట్టడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.



## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా**

**త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష**

**హైదరాబాద్,జూలై 16 ఆంధ్ర ప్రగతి**

కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ **మిగతా 2లో...**



## జగన్నాథ రథయాత్రలో అపశృతి

**తొక్కిసలాటలో ఒకరు మృతి**

**వందమందికి పైగా భక్తులకు గాయాలు**



## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

**ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ**

**డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్**

**సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి**

**పార్టీలకు సమయం ఇవ్వాలని విన్నపం**

**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు.**మిగతా 2లో...**



## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

**9వ తరగతిలో మూడో భాషను ఆపేయాలన్న కోర్టు**

**ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతుందని వ్యాఖ్య**

**కొత్త భాషను 6వ తరగతిలోనే ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచన**

**తమిళనాడులో నవోదయ కేసు విచారణలో ఈ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి**

9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి**మిగతా 2లో...**



# అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద స్కామ్ అని ఆరోపించారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకోవడానికి ప్రత్యేకంగా జీవోలు తెచ్చి... ఆ పని పూర్తికాగానే జీవోలను రద్దు చేశారన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు సైతం వారి చేతుల్లోనే ఉన్నాయని, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, జూడో సంఘానికి నారా లోకేశ్ తోడల్లుడు భరత్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా దోచిపెడుతున్నారని జగన్ మండిపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో చదరపు అడుగుకు రూ. 20,000 పైనే ఖర్చు చూపిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దోపిడీ చేస్తున్నారని, భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు ఒప్పుకోని రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ. 5,000 కోట్ల విలువతో నిర్మితమైన రామాయపట్నం పోర్టును కేవలం రూ. 1,500 కోట్లకే ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పెద్ద కుంభకోణం కాదా? ఇలాంటి ఆదాయ వనరులను ప్రైవేటుకు ఇస్తే రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది?" అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అప్పులు చేయడంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ధ్వజమెత్తారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టం పరిమితులను సైతం ఉల్లంఘించి గత రెండేళ్లలోనే రూ. 3.6 లక్షల కోట్ల భారీ అప్పులు చేశారని ఆరోపించారు. ఇంత అప్పు తెచ్చినా... ప్రజలకు, రాష్ట్రానికి చేసింది మాత్రం శూన్యమని విమర్శించారు. ఇసుక, మైన్స్, లిక్కర్ ఇలా ప్రతి రంగంలోనూ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు

# పట్టాలెక్కనున్న తొలి హైడ్రోజన్ రైలు

మొదటి పేజీ తరువాయి

జింద్ నుంచి సోనిపట్ మధ్య ఆ రైలు నడవనున్నది. ఈ రెండు స్టేషన్ల మధ్య 89 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రైలులో మొత్తం 10 కోచ్‌లు ఉంటాయి. గరిష్ఠంగా 75 కిలోమీటర్ల వేగంతో వెళ్తుంది. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో దీన్ని డిజైన్ చేశారు. ఫ్యూయల్ సెల్ డీపీఆర్ఎస్ విధానంలో రైలు నడవనున్నది. 1200 కిలోవాట్ల ప్రొపల్షన్ సిస్టమ్ ఆ రైలుకు ఉంటుంది. 2025లో జింద్-సోనిపట మధ్య ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించారు. మే 22వ తేదీన 10 కోచ్‌ల హైడ్రోజన్ రైలు కోసం రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. హైడ్రోజన్ ట్రైన్ నెంబర్ 74010 జింద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 7.40 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ తర్వాత సోనిపేట్‌కు 9.40 నిమిషాలకు చేరుకుంటుంది. ఫ్యూయల్ సెల్స్ ఆధారంగా హైడ్రోజన్ రైలు విద్యుత్తను ఉత్పత్తి చేస్తుంది. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రియాక్షన్‌తో విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఆనోడ్‌పై హైడ్రోజన్, క్యాథోడ్‌పై ఆక్సిజన్ రియాక్ట్ అవుతుంది. ఆనోడ్‌లో హైడ్రోజన్ కణాలు.. ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లుగా విభజన అవుతాయి. ప్లాటినం ఉత్ప్రేరకం ఆధారంగా ప్రోటాన్లతో ఆక్సిజన్ కలిసి వాటర్‌గా మారుతుంది. ఈ విధానంలో రైలు ఇంజిన్ నడుస్తుంది. హైడ్రోజన్ రైళ్లను 2018లో తొలిసారి జర్మనీలో ప్రవేశపెట్టారు. ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టామ్ వీటిని డెవలప్ చేశాయి. ఈ రైలు కోసం జింద్‌లో హైడ్రోజన్ జనరేషన్, రీఫ్యూయలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. కంప్రెస్డ్ హైడ్రోజన్ గ్యాస్‌ను నిల్వ చేసేందుకు పెట్రోలియం శాఖ లైసెన్సు జారీ చేసింది. మొత్తం 12 స్టేషన్లలో రైలు ఆగుతుంది. జింద్ సిటీ, పాండు పిందర, లలిత్ ఖేరా, భంబేవా, ఇషాపూర్ ఖేరి, బూటానా, ఖంద్రాయి, గోహనా, రబ్రా, లాత్, మోహనా హర్యానా, భర్వాస్ని స్టేషన్లలో ఆ రైలు ఆగనున్నది. శిలాజ ఇంధనాల తరహాలో హైడ్రోజన్ మూడు రెట్ల శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అయితే

ప్రస్తుతం ఈ విశ్వంలో హైడ్రోజన్ ఎక్కువ స్థాయిలో లభిస్తుంది. దీన్ని ఇంధనంగా వాడితే, అది కేవలం నీటి ఆవిరిని, వేడిని మాత్రమే బై ప్రోడక్ట్స్‌గా రిలీజ్ చేస్తుందని చెబుతున్నారు. దీని వల్ల పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని భావిస్తున్నారు.

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

మొదటి పేజీ తరువాయి

పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ. 1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్థంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ. 178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ. 1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. వచ్చే కేబినెట్‌కు నూతన విధానంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం-వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని... సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్‌ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగంప్రభుత్వం వద్ద నిరర్థకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని.. పట్టణ ప్రాంతాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రోస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఐఅండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

## ఆధ్యాత్మిక చింతన జీవితంలో

# భాగం కావాలి

సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు. అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు చక్కగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేలకు పైగా పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఆహారం అందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున 500 కోట్ల మందికి ఆహారం అందించడం అరుదైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా ప్రతిరోజూ 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం సమాజంపై పడుతోందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మన జీవితాల్లో ఒత్తిడి దూరం కావాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గమని ఆయన పేర్కొన్నారు. మైక్రో ఫ్యామిలీలు కాకుండా ఉమ్మడి కుటుంబాలు ఉండాలని, అదే భారతీయ సంప్రదాయమని చెప్పారు. సమస్యలను, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేలా ఆధ్యాత్మిక మార్గంలో మనల్ని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించామని సీఎం చంద్రబాబు తెలిపారు. సమాజం మొత్తాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలే దేవాలయాలని, వాటి ఆధ్యాత్మిక శోభకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నాణ్యమైన జీవనం లేకపోతే ఎంత సంపద ఉన్నా నిరర్థకమని గుర్తించాలని సూచించారు.

# ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

### సెప్టెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలతో ప్రారంభం




**అమరావతి,జూలై 16 ఆంధ్ర ప్రగతి**ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే ఈ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

మొదటి పేజీ తరువాయి

బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

# 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి" అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

మొదటి పేజీ తరువాయి

ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్థన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

# ఈ నెల 22న తల్లికి వందనం

మొదటి పేజీ తరువాయి

మంజూరు చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 42,70,802 మంది తల్లులకు, వారి 67,47,190 మంది పిల్లలకు లబ్ధి చేకూరనుంది. జులై 22వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నారు. విద్యార్థుల్లో డ్రాపౌట్లను తగ్గించి, వారి చదువులో తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తోంది. గత విద్యా సంవత్సరం (2025-26) నుంచి అమలవుతున్న ఈ పథకం కింద, 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పిల్లలను బడికి పంపుతున్న ప్రతి తల్లికి, వారి పిల్లల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒక్కో బిడ్డకు ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుంది.

# జగన్నాథ రథయాత్రలో అపశృతి

### తొక్కిసలాటలో ఒకరు మృతి

### వందమందకి పైగా భక్తులకు గాయాలు

**పూరీ,జూలై 16 ఆంధ్ర ప్రగతి** ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. గ్రాండ్ రోడ్డులో రద్దీ విపరీతంగా పెరగడంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మరణించగా 100 మందికి పైగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, రద్దీ విపరీతంగా పెరగడంతో ఓ వ్యక్తికి ఊపిరాడక స్పృహ తప్పిపోయినట్టు తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు అయితే, ఈ విషయంపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మరోవైపు, రద్దీ ఎక్కువైన ప్రాంతంలోని మిగిలిన వారిని సహాయక సిబ్బమది తక్షణం తరలించారు. సుమారు 120 మందిని ఆసుపత్రిలో చేర్చినట్టు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన నేపథ్యంలో రద్దీ నియంత్రణకు అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టినట్టు సమాచారం. ప్రపంచప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథుడి రథయాత్ర లక్షల మంది భక్తుల మధ్య గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే.

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

చేశారు. కేంద్ర ప్రభుత్వం 5 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఓ-హూఓఇ రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది. -హూష్ట్రాలు సొంతంగా ఓ-హూఓఇ ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్ట్ 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం17 జులై 2026

# వందేళ్ళ నాటి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం.

**500 కుటుంబాలకు ఇంటి పట్టాలు.**

**జిల్లా కలెక్టర్, అధికారులకు లబ్ధిదారుల సన్మానం.**
**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు, జూలై 16:**
దాదాపు శతాబ్ద కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ సమస్యకు తెరపడింది. కల్లూరు మండలం చింతల ముని నగర్ కు సంబంధించి సర్వే నంబర్ 448/ఏ3లో 8.10 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన 22-ఏ నిషేధిత జాబితా సమస్య పరిష్కారమవడంతో 500 కుటుంబాలకు ఇంటి పట్టాలకు మార్గం సుగమమైంది. చింతల ముని నగర్ లో 500 కుటుంబాలు తమ పూర్వీకుల కాలం నాటి నుండి వందేళ్ళ నుండి నివసిస్తూ ఉన్నారు. 1982 లో వీరికి పట్టాలు ఉన్నా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉండడంతో కొనడానికి, అమ్మడానికి వీలు లేకుండా పోయింది.. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు ఈ సమస్య పరిష్కరించడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కలెక్టరేట్ కు వచ్చి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులను శాలువాలతో సన్మానించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఒకే సమస్యతో వందలాది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నప్పుడు దానిని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడం మా బాధ్యత అని అన్నారు. జిల్లాలో ఇలాంటి మరో 20 ప్రధాన భూ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పట్టా భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు, 22-ఏ నిషేధిత జాబితా వంటి అంశాల్లో ఉన్న లోపాలను సరిచేస్తూ భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. రీ-సర్వేలో పాస్ బుక్ లు జారీకి ముందే ఆన్లైన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో భూ రికార్డులను పూర్తిస్థాయిలో సరిచేసి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా చేస్తున్నామని తెలిపారు. చాలా సందర్భాల్లో ప్రజలు దరఖాస్తు చేయకముందే సుమోటోగా రికార్డులను పరిశీలించి తప్పులను సవరించడం జరుగుతోందని చెప్పారు.




**మీ ఆనందమే మా సంతృప్తి...**
**అందరికీ ఒకేసారి చేయలేకపోవడమే మా బాధ**

లబ్ధిదారులు సన్మానించేందుకు రావడంపై స్పందించిన కలెక్టర్, "మొదట సమస్యతో వచ్చారని అనుకున్నా. కానీ సమస్య పరిష్కారమైన ఆనందాన్ని పంచుకోవడానికి వచ్చారని తెలిసి ఎంతో సంతోషంగా అనిపించింది. వేలాది పెండింగ్ కేసులను ఒక్కోటి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నాం. అందరికీ ఒకేసారి న్యాయం చేయలేకపోవడమే మా బాధ. అయితే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ముందుకు సాగుతున్నాం" అని పేర్కొన్నారు.

**"ఇన్నేళ్ల టెన్షన్ ఒక్కరోజులో పోయింది"**

భావోద్వేగానికి గురైన లబ్ధిదారులు మాట్లాడుతూ... "ఎన్నో ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగాం. ఆశలు వదిలేసుకున్న సమయంలో కలెక్టర్ చొరవతో మా సమస్యకు ముగింపు లభించింది. ఇన్నేళ్లుగా మోసిన మానసిక భారం ఈరోజుతో దిగిపోయింది. మా ఆనందాన్ని తెలియజేయడానికే ఇక్కడికి వచ్చాం" అని అన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్, "ఈ విజయం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజల హక్కులను కాపాడుతూ ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే మా బాధ్యత" అని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో సందీప్ కుమార్, తహసీల్దార్ ఆంజనేయులు, శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# జూలై 24న జిల్లాలోని అన్ని కళాశాలల్లో ఘనంగా నిర్వహణ.

**తల్లిదండ్రులుఉపాధ్యాయుల మధ్య సమన్వయంతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం లక్ష్యం.**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు, జూలై 16:**
విద్యలో నాణ్యతను పెంపొందించడం, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య సమన్వయంతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే (మెగా పి.టి.ఎమ్.) కార్యక్రమాన్ని ఈ నెల జూలై 24వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెగా పేరెంట్స్ డే, మరియు సంబంధించిన అంశాలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరాలు వెల్లడించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దుకోవడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రిక ద్వారా తన తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానిస్తారని చెప్పారు. తల్లిదండ్రులిద్దరూ కూడా తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై పిల్లల విద్యా పురోగతి, అభ్యాస స్థాయి, ప్రవర్తన, క్రమశిక్షణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో నేరుగా చర్చించాలని సూచించారు.
ఈ సమావేశాన్ని కేవలం సమీక్షా సమావేశంగా కాకుండా కుటుంబ సమేతంగా పాల్గొనే వేడుకగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లుల కోసం ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి పోటీలు, తండ్రుల కోసం టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుడు) తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రుల్లో పాఠశాలల పట్ల మరింత అనుబంధం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు.ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుతల్లిదండ్రుల వన్-ఆన్-వన్ సమావేశాలు, విద్యార్థుల విద్యా ప్రగతిపై సమగ్ర సమీక్ష, సాంస్కృతిక కార్యక్రమాలు, 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే అంశంపై అవగాహన కార్యక్రమం, లీప్ మరియు డోనర్ యాప్ ల పరిచయం, అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**'లీప్' యాప్ తో ఇంటి నుంచే విద్యార్థుల విద్యా ప్రగతి**

మెగా పేరెంట్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన (లీప్) యాప్ ను ప్రతి తల్లిదండ్రి మొబైల్లో డౌన్లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల పరీక్షల ఫలితాలు, సబ్జెక్టుల వారీగా అభ్యాస సామర్థ్యం, రోజువారీ హాజరు, నేర్చుకునే పురోగతి, పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించేలా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో డోనర్ యాప్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ యాప్ ద్వారా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని కలెక్టర్ తెలిపారు. తల్లికి వందనం' పథకం అమలులో సాంకేతిక కారణాల వల్ల 390 సమస్యలు ఉన్నాయని, వీటిని కూడా త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు.
జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వారంలోపు అన్ని పాఠశాలల్లో నియామకాలు పూర్తవుతాయని తెలిపారు. వలస కుటుంబాల పిల్లల కోసం ప్రతిపాదించిన 100 సీజనల్ హాస్టళ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 12 కేజీబీవీలు, 4 బీసీ వెల్ఫేర్, 7 సోషల్ వెల్ఫేర్ పాఠశాలలను ప్రారంభించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మంత్రాలయం, పత్తికొండలో రెండు ఎంజేపీ పాఠశాలలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మన బడి మన భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా అతను గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు చాలా వరకు పంపిణీ చేయడం జరుగుతుంది అని కలెక్టర్ తెలిపారు.

**పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం వేల మందికి లబ్ధి**

చాలా కాలంగా పెండింగ్లో ఉన్న 1,142 బల్క్ కేసులను పరిష్కరించడం ద్వారా 3,319 మంది లబ్ధిదారులకు న్యాయం జరిగిందని తెలిపారు. ఇటీవల 120 మందికి కారుణ్య నియామకాలు కల్పించామని కలెక్టర్ చెప్పారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో డీఈవో జి. సుధాకర్, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి.

**..డిజిటలీకరణ, ఏఎస్డీ జాబితాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సీఈఓ సమీక్ష.**

**..సకాలంలో పెండింగ్ అంశాల పరిష్కారానికి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 16:**
ఆంధ్రప్రదేశ్‌లో 2026 ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. అమరావతి వెలగపూడిలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణలో భాగంగా డిజిటలీకరణ, ఏఎస్డీ జాబితాల తయారీ, డీఎస్‌సీఎస్ అనామలీస్ పరిష్కారం, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, బీఎల్‌ఓల పెండింగ్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలను జిల్లా వారీగా తెలుసుకున్నారు. డీఎస్‌సీఎస్‌కు సంబంధించిన అనామలీస్‌ను వేగంగా పరిష్కరించాలని సూచించారు. బీఎల్‌ఓల వద్ద పెండింగ్‌లో ఉన్న (బుక్ ఎ కాల్ విత్ బిఎల్‌ఓ), ఇతర పెండింగ్ అంశాలను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ జరగని ఓటర్లను వెంటనే గుర్తించి మ్యాప్ చేయాలని, ఓటర్ల వివరాల్లో ఫోటోలు స్పష్టంగా లేకపోయినా లేదా పాత ఫోటోలు ఉన్నా వాటి స్థానంలో తాజా కలర్ ఫోటోలను అప్‌డేట్ చేయాలని సూచించారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో బీఎల్‌ఓల వద్ద ఉన్న పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. డీఎస్‌సీఎస్‌కు సంబంధించిన అనామలీస్ సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తికాని బీఎల్‌ఓలకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించి త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేయిస్తామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఇచ్చిన ప్రతి సూచనను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. డీఎస్‌సీఎస్ అనామలీస్, ఏఎస్డీ జాబితాల తయారీ, బీఎల్‌ఓ పెండింగ్ అంశాల పరిష్కారం, మ్యాపింగ్ సమస్యలు, ఫోటో అప్‌డేషన్ తదితర పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వచ్చే శనివారం మరోసారి సమీక్ష నిర్వహిస్తానని... అప్పటిలోపు గణనీయమైన పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు.





**ఆంధ్ర ప్రగతి కర్నూల్ టౌన్ జూలై 16:**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక దుపాడు నందుగల అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ నందు సైబర్ క్రైమ్స్ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. జడ్జి మాట్లాడతూ సమాజంలో ఆన్ లైన్ లలో అనేక రకాలుగా సైబర్ నేరాలు జరుగు చున్నాయని తెలిపారు. వాటిని ఎలా ఎదుర్కొని తమను తాము ఎలా రక్షించు కోవాలో వివరించారు. ఐసిఐసిఐ బ్యాంక్ రీజినల్ హెడ్ విశాల్ గారు మనీ సంబంధిత ఆన్లైన్ మోసాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. బ్యాంకులు ఎప్పుడు ఫోన్ చేసి ఏటీఎం కార్డు పిన్ నెంబర్ మరియు ఓటీపీలను అడగవని చెప్పారు. అనుమానాస్పద లింకులని డౌన్లోడ్ చేసుకోవద్దని తెలిపారు. కర్నూలు సైబర్ క్రైమ్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆన్లైన్లో జరిగే మోసాల ను గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని తెలిపారు. నేరం జరిగిన వెంటనే కంప్లైంట్ చేస్తే మనీ రికవరీ ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. డిజిటల్ అరెస్టు మొదలైన వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు సైబర్ క్రైమ్స్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్టూడెంట్స్ కు కర్నూలు లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ సంస్థ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సహకారంతో జడ్జి గారి చేతుల మీదుగా స్టూడెంట్ లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక మహిళా ఇంజనీరింగ్ కాలేజి హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ జావీద్, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సీఐ ప్రవీణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంక్ రీజనల్ హెడ్ విశాల్,చీఫ్ మేనేజర్ రవిశంకర్, బ్రాంచ్ మేనేజర్ మహమ్మద్ గౌస్,డిప్యూటీ మేనేజర్ జయరాం, లెక్చరర్లు,కళాశాల విద్యార్థినులు మొదలగు వారు పాల్గొన్నారు.

# నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ.

**-రాయలసీమ యూనివర్సిటీ, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట బసవరావు.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ జులై 16:**
ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ సహకారంతో నిర్వహిస్తున్న "డిజిటల్లీ స్కిల్డ్ & ఇండస్ట్రీ రెడీ యూత్ మిషన్" కార్యక్రమం సంబంధించిన పోస్టర్ రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట బసవరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విజయ కుమార్ నాయుడు, సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్ మరియు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మొదలగు వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యువత డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకొని, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుని, పరిశ్రమలకు సిద్ధమైన ప్రతిభావంతులుగా ఎదగాలని, 17 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు పూర్తిగా ఉచితంగా డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందించడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమల గుర్తింపు పొందిన సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు.రిజిస్ట్రార్ విజయ కుమార్ నాయుడు గారు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రగతి మరియు సైబర్ సెక్యూరిటీ కోర్సులను నాస్కామ్ టెక్నాలజీస్ వారు ఆన్ లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు మరియు విశ్వవిద్యాలయాల ప్రిన్సిపాళ్లు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రతి కళాశాల ఒక ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌తో పాటు ఇద్దరు స్టూడెంట్ అంబాసిడర్లను వెంటనే నామినేట్ చేసి వివరాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ కోర్సులకు చాలా డిమాండ్ ఉన్నదని ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న ఈ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఫేజ్-2 ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**..పోస్టుల పునర్వ్యవస్థీకరణ, ఈ-కేవైసీ, పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీపై ప్రత్యేక దృష్టి.**

**..ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 16:**
రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా గతంలో జిల్లా స్థాయిలో ఉన్న పలు పోస్టులను జోనల్ పరిపాలనా పరిధిలోకి తీసుకువచ్చినట్లు సాధారణ పరిపాలన శాఖ (సర్వీసెస్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం అమరావతి నుండి పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, పోస్టుల విభజన, ఫేజ్-2 ఉద్యోగాల భర్తీ, రెవెన్యూ సంబంధిత అంశాల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ మాట్లాడుతూ, పరిపాలనా సంస్కరణల్లో భాగంగా గతంలో జిల్లా స్థాయిలో ఉన్న పలు పోస్టులను జోనల్ పరిపాలనా పరిధిలోకి తీసుకువచ్చామని తెలిపారు. కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ-జోన్ల ఏర్పాటుకు అనుగుణంగా పోస్టుల పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నామని, ఇందుకు సంబంధించిన అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన శాఖల ద్వారా దశలవారీగా జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఫేజ్-2 ఉద్యోగ నియామకాల కింద రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,468 ఖాళీలను గుర్తించినట్లు పేర్కొంటూ, ఆయా పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ ప్రక్రియను 2026 ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన శాఖలు, కేడర్లలో పోస్టుల విభజన ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఫేజ్-2 ఖాళీల భర్తీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. పోస్టుల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి అవసరమైన అన్ని వివరాలను కాడస్ట్రల్ విభాగానికి పంపించినట్లు, సంబంధిత పత్రాల ధృవీకరణ (డాక్యుమెంట్ వెరిఫికేషన్) ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ తుది దశకు చేరుకుందని, మరో రెండు రోజుల్లో సుమారు 25 పాస్‌బుక్స్ అందనున్నాయని, అనంతరం మిగిలిన పాస్‌బుక్స్ పంపిణీని కూడా పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే ఆగస్టు నెల కార్యాచరణలో భాగంగా 28 గ్రామాలను ఎంపిక చేశామని, సంబంధిత డేటా శాతాన్ని పరిశీలించి అవసరమైన సవరణలు చేసి అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించామన్నారు. డ్రాఫ్ట్ ఈ-కేవైసీతో పాటు ఇతర రిమార్క్స్ ఎంట్రీల ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**..120 సంవత్సరాల చరిత్ర కలిగిన మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి ని అడ్డకట్ట వేయలేరా.**

**..ప్రజల సొమ్ము అవినీతిపరుల పాలు. -కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 16:**




నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ధనుంజయ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మతో కలిసి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ..

నంద్యాలలో 120 ఏళ్ల చరిత్ర కలిగిన మున్సిపాలిటీలో ఎన్నడూ లేని విధంగా ప్రజల సొమ్మును కాజేస్తున్నారు ఇంటి దొంగను... కూడా పట్టుకోలేదని సామెత ప్రకారం మున్సిపాలిటీలో నీ గ్యారేజీలో వెహికిల్లకు ఆయిల్ మార్చడంలో గాని షేర్ పాస్టులు మార్చడంలో గాని టైర్లు మార్చడంలో గాని ఇలా అనేక వాటిపైన అదనపు బిల్లులతో అవినీతి జరుగుతుంది అదేవిధంగా బయట పాగింగ్ బేరింగ్ తదితర వాటిలో కూడా ప్రజల సొమ్ము వృధా అవుతుంది. ఈ అవినీతి గురించి మున్సిపల్ కమిషనర్ గారికి తెలియక జరిగితే వాటిపై నిజాలు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలి. కమిషనర్ గారికి తెలిసి ఉంటే కనుక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా పట్టణ ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## వెలుగోడులో ఈనెల 17న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

**..వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 16:**



జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీన శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు మండలంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వెలుగోడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలతో పాటు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వెలుగోడు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ ఒప్పందాలు రద్దు చేయాలి.

**ఈ నెల 22న రాష్ట్రవ్యాప్త నిరసనలకు రైతు సంఘం పిలుపు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 16:**




భారత్అమెరికా వ్యవసాయ రంగానికి సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలను తక్షణమే విరమించుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 24న కుదరనున్న ఒప్పందాలకు నిరసనగా జూలై 22న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని రైతు సంఘాల ఐక్యవేదిక నిర్ణయించినట్లు తెలిపారు.

గురువారం నంద్యాలలోని నరసింహయ్య భవన్లో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రామచంద్రుడుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఒప్పందాల వల్ల మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పాల ఉత్పత్తులు తదితర వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగి దేశీయ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. రైతులు పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములను దీర్ఘకాల లీజుకు ఇవ్వడాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని, రైతుల భూముల హక్కులు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. భూములు కోల్పోయే రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎల్నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున అన్ని పంటలకు పంట బీమా వర్తింపజేయడంతో పాటు రైతులపై ప్రీమియం భారం తగ్గించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభాకర్ రెడ్డి కోరారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

**నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు. -జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 16:**నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలోని గోపాలకృష్ణ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా డీఏపీ, యూరియా విక్రయాలను ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్, బిల్లులు, ధ్రువపత్రాలు, భౌతిక నిల్వలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ ద్వారా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్, ఐఎఫ్ఎంఎస్ వివరాలు, భౌతిక నిల్వలు ఒకే విధంగా ఉండాలని ఆదేశించారు. ఎంఆర్పీ కంటే అధిక ధరకు ఎరువులు విక్రయించరాదని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎరువుల కొనుగోలుకు ఇతర ఉత్పత్తులను బలవంతంగా విక్రయించరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు1985 ప్రకారం చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం కొత్తపల్లి సమీపంలోని జీలుగ పచ్చిరొట్ట పైరు సాగు చేసిన పొలాన్ని సందర్శించిన ఆయన, ప్రధాన పంటకు ముందు పచ్చిరొట్ట పంటను సాగు చేసి నేలలో కలియదున్నడం ద్వారా నత్రజని ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

# నంద్యాలలో తొలి జగన్నాథ రథయాత్ర

**..భక్తిశ్రద్ధలతో వేలాది మంది పాల్గొన్న ఇస్కాన్ రథోత్సవం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 16:**






ఇస్కాన్ ఆధ్వర్యంలో నంద్యాలలో తొలిసారిగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర గురువారం భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక వైభవంగా జరిగింది. మార్కెట్ యార్డ్ వద్ద ప్రారంభమైన రథయాత్రలో జగన్నాథుడు, బలదేవుడు, సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించగా, వేలాది మంది భక్తులు రథ తాడును లాగుతూ హరినామ సంకీర్తనలు, భజనలతో పాల్గొన్నారు.రథయాత్ర పద్మావతి నగర్, టీటీడీ రోడ్, జీవీ మాల్, శ్రీనివాస్ సెంటర్, సంజీవ్ నగర్ గేట్ మీదుగా ఆర్.ఎస్. రోడ్డులోని సౌజన్య కళ్యాణ మండపం వరకు కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీమాన్ మధురేశ్ ప్రభు జగన్నాథ లీలలను వివరించగా, స్వామివారికి 56 రకాల మహాభోగం సమర్పించారు. అనంతరం నేతి దీప హారతి నిర్వహించి వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఆధ్యాత్మిక సభలో వక్తలు జగన్నాథ రథయాత్ర విశిష్టతను వివరించి, రథ దర్శనం, రథ తాడును స్పర్శించడం భక్తులకు ఆధ్యాత్మిక పుణ్యాన్ని ప్రసాదిస్తాయని తెలిపారు. నంద్యాలలో ఇస్కాన్ శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి స్థల దానం లేదా ఆర్థిక సహాయం అందించాలని దాతలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెదుర్ల రామచంద్రరావు, మార్కెట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ సంరక్షణలో ఇద్దరు చిన్నారులు



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 16:**

చిన్నారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, తాము సిరివెళ్ల ప్రాంతానికి చెందినవారమని తెలిపారు. అయితే, వారి పూర్తి చిరునామా మరియు కుటుంబ సభ్యుల వివరాలు ఇంకా నిర్ధారణ కాలేదు.ఈ చిన్నారులను ఎవరైనా గుర్తిస్తే లేదా వారి తల్లిదండ్రులు, బంధువుల గురించి సమాచారం తెలిసి ఉంటే దయచేసి వెంటనే నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ను సంప్రదించండి.

ఈ సమాచారాన్ని సిరివెళ్ల మండల ప్రజలు, గ్రామ పెద్దలు, మసీదు కమిటీలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా పంచి చిన్నారులను వారి కుటుంబ సభ్యులతో త్వరగా కలిపేందుకు సహకరించవలసిందిగా మనవి.

## పొన్నాపురం కాలనీ సమస్యల పరిష్కారానికి ఎన్ఎండి ఫయాజ్ కీలక చొరవ.!

**..త్వరలోనే రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని హామీ.**

**..వెనువెంటనే చెత్త తొలగింపు, శానిటైజేషన్ పనులు ప్రారంభం.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 16:**నంద్యాల పట్టణ పరిధిలోని 19 వార్డ్ పొన్నాపురం కాలనీ, పొన్నాపురం ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గురువారం పొన్నాపురం కాలనీలో స్వయంగా పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను స్వయంగా పరిశీలించిన ఆయన, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. కాలనీలో అధ్వాన్నంగా మారిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేందుకు త్వరలోనే శాశ్వత పనులను ప్రారంభిస్తామని ఫయాజ్ కాలనీవాసులకు తెలిపారు. పొన్నాపురం పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే మున్సిపల్ సిబ్బంది సాయంతో తొలగింపజేశారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తి చెందకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా కాలనీ వీధుల్లో తక్షణమే శానిటైజేషన్ (స్ప్రేయింగ్, బ్లీచింగ్) పనులను ప్రారంభించారు. కాలనీ ప్రజల ఆరోగ్యానికి, మౌలిక వసతుల కల్పనకు మా మొదటి ప్రాధాన్యత అన్నారు . పొన్నాపురం కాలనీ సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతాం అని ఫయాజ్ తెలిపారు. ఈ పర్యటనలో ఫయాజ్ వెంట స్థానిక 19 వార్డ్ టీడీపీ ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), ఖాజా శంకర్, మాజీ ఎంపీటీసీ జనార్ధన్, జగదీష్ గౌడ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# భారత్‌ను భయపెడుతున్న ఎల్ నినో..

## చరిత్రలో ఎన్నడూ లేని కరువు రానుందా..?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 16:**

వేసవితగ్గి వర్షాకాలం వచ్చినా ఎండలు మాత్రం తగ్గడం లేదు. దీనికి ప్రధాన కారణంగా వేగంగా తీవ్రరూపం దాల్చుతున్న 'ఎల్ నినో' అని తెలుస్తోంది.

రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్న ఎల్నినో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ శాస్త్రవేత్తలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది మునుపెన్నడూ లేని విదంగా చరిత్రలోనే అత్యంత బలమైన వాతావరణ మార్పులలో ఒకటిగా నిలువనున్నట్టు అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ధృవీకరించింది. ఈ ఏడాది చివరి నాటికి ఇది మరింత బలపడి, ఉత్తరార్ధగోళ శీతాకాలంలో గరిష్ట స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

**గత రికార్డులను బద్దలు కొట్టే దిశగా.**

వాతావరణ శాస్త్రవేత్త జీక్ హౌస్‌ఫాదర్ 14 రకాల వాతావరణ నమూనాల నుండి సేకరించిన 667 అంచనాల విశ్లేషణ ప్రకారం ప్రస్తుత పొంచి ఉన్న ఈ ఎల్ నినో గతంలో కంటే ఎక్కువ వినాశాన్ని సృష్టించిన వచ్చని అంచనా వేస్తున్నారు. అంటే 1982-83, 1997-98, 2015-16 నాటి రికార్డులను కూడా ఇది అధిగమించే అవకాశం ఉందని తెలిపారు. 2015-16లో గరిష్టంగా 2.75లీజ ఉష్ణోగ్రత వ్యత్యాసం నమోదు కాగా, ఈసారి ఇది ఏకంగా 3.6లీసీ వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

**ఈ అంచనాలు నిజమేనా? ప్రస్తుత పరిస్థితి ఏంటి?**

నోయ డేటా ప్రకారం, జూలై 13 నాటికే పసిఫిక్ మహాసముద్రంలోని నినో 3.4& ప్రైమ్ ప్రాంతంలో ఉష్ణోగ్రత వ్యత్యాసం 2.2లీజ కి చేరిందని.. 1982 నుండి ఉపగ్రహ రికార్డులను పరిశీలిస్తే, ఒక క్యాలెండర్ ఏడాదిలో ఇంత ముందుగానే ఈ స్థాయి వేడి నమోదు కావడం ఇదే మొదటిసారని నివేదికలు చెబుతున్నాయి. ఈ స్థాయిలో వేడెక్కడం అనే రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన వడగాలులు, వరదలు, కరువు పరిస్థితులు ఏర్పడడానికి సూచనలు కావొచ్చని నివేదికలు అంచనా వేస్తున్నాయి.



**భారతదేశంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది.**

భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వర్షపాతం దీర్ఘకాల సగటులో కేవలం 90 శాతం మాత్రమే ఉండే అవకాశం ఉంది. సాధారణంగా ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించే 'హిందూ మహాసముద్ర ద్విధ్రువం' ఈసారి తటస్థంగా ఉందని.. అంటే, ఎల్ నినో సృష్టిస్తున్న నష్టాన్ని అడ్డుకునే ఎలాంటి సహజ పరిహార యంత్రాంగం ప్రస్తుతం మనకు అనుకూలంగా లేదని తెలిపింది. ఈ కారణంగా గత జూన్ నెలలో వర్షపాతం సాధారణం కంటే 40 శాతం తక్కువగా నమోదైందని.. గత 126 ఏళ్లలో ఇది దేశంలోనే 5వ అత్యంత తక్కువ వర్షపాతం జూన్‌లోనే నమోదైనట్టు తెలుస్తోంది.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLISHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం17 జులై 2026

# ఎరువుల దుకాణాల లో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 15:**
నంద్యాల మండలంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఎరువుల దుకాణాల్లో తనికీలు నిర్వహించారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామం లో గోపాల కృష్ణ ట్రేడర్స్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ తనిఖీలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రభుత్వ యాప్ ద్వారా డి. ఎ. పి , యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా దుకాణం లో స్టాక్ రిజిస్టర్, రశీదులు, పలు ధ్రువపత్రాలు మరియు స్టాక్ నిల్వలు తనిఖీ చేయడం జరిగింది.ప్రభుత్వ యాప్ ద్వారా మాత్రమే యూరియా మరియు డి. ఎ. పి ఎరువులను అమ్మాలని , డి ఎ పి , యూరియా విక్రయించే ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చెయ్యడం జరిగింది.

ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డి.ఏ. పి , యూరియా అమ్మే డీలర్లు , స్టాక్ రిజిస్టర్ , భౌతిక నిల్వలు తేడాలు లేకుండా నిర్వహించాలని అదేవిధంగా రషీదులు సరిగా నిర్వహించాలని అదే విధంగా డీలర్లు అందరూ ఎమ్మార్పీ ధరకు మించి ఎరువులు



విక్రయించరాదనీ ప్రతీ రోజు స్టాక్ రిజిస్టర్ , స్టాక్ బోర్డు అప్డేట్ చెయ్యాలని, ఎరువులు , పురుగుమందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు. ప్రతి ఎరువుల ధుఖాన యాజమానులు తప్పని సరిగా సేల్స్, మెషీన్ లో , ఫిజికల్ స్టాక్,రిజిస్టర్ స్టాక్ లు సమానంగా వుండాలని, అలాగే ఎరువుల కొనుగోలుకు ఇతర ఉత్పత్తులను (లింక్ ప్రొడక్ట్స్ ) ను బలవంతంగా రైతులకు ఇవ్వరాదనీ హెచ్చరించారు అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మినా, రైతులకు లింక్ ప్రొడక్ట్స్ ఇచ్చినా వారిపై ఎఫ్.సి.ఓ 1985 ప్రకారం చర్యలు



తీసుకుంటామని, అలాగే సదరు డీలరు లైసెన్స్ ను రద్దు చేస్తామని హెచ్చరించారు.తర్వాత మార్గ మధ్యలో పచ్చిరొట్ట పైరు అయిన జీలుగ సాగు చేసిన పొలాన్ని సందర్శించి రైతులతో పచ్చి రొట్ట పైరు యొక్క ఉపయోగాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన పంట కంటే ముందుగా పచ్చి రొట్ట సాగు చేసి కలియ దున్నడం వలన నత్రజని ఎరువుల వాడకం తగ్గించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు గారు పాల్గొన్నారు.

# నంద్యాల దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ (సమ్మె).

**- జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు షేక్. ఫరూక్, తోడేటి రమేష్**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 16:**
జిఓ ఎంఎస్ నెంబర్ 396 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రిజిస్ట్రేషన్ శాఖ ప్రవేటీకరణకు నిరసనగా ఈ నెల 20వ తేదీ నుండి 31 వరకు తమ పనులకు స్వస్థి పలికి పెన్ డౌన్ చేయాలని నంద్యాల జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు షేక్. ఫరూక్, తోడేటి రమేష్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల ప్రజల ఆస్తులకు భద్రత కోల్పోవడమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది దస్తావేజు లేఖర్ల జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందనీ, ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు నిరసనలు, సమ్మెలు, పెన్ డౌన్ ల రూపములో ఎన్ని చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యావత్తు దస్తావేజు లేఖర్లు తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అలాగే ప్రైవేటీకరణను నిరసిస్తూ జిఓ ఎంఎస్ నెంబర్ 396 ను రద్దుచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది దస్తావేజు లేఖర్ల జీవన భృతిని కాపాడాలని వారు డిమాండు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న (10) పది సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పరిధిలోని దస్తావేజు లేఖర్లు అందరూ పెన్ డౌన్ ప్రకటించడమైనది కాబట్టి ప్రజలందరూ సహకరించవలసిందిగా వారు కోరారు.

# మెగా పీటీఎం ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

**జూలై 24న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 4వ మెగా పీటీఎం నిర్వహణ**

**తల్లికి వందనం సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**ఆంధ్ర ప్రగతినంద్యాల జూలై 16**
ఈ నెల 24న నిర్వహించనున్న నాలుగో మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ (పీటీఎం)ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మెగా పీటీఎంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాత్రమే మెగా పీటీఎంను నిర్వహించాలని, కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ద్వారా స్థానికంగా లభించే పర్యావరణహిత సామగ్రితో ఆహ్వాన పత్రికలు తయారు చేసి తల్లిదండ్రులకు అందించాలని సూచించారు. గతంలో ఎక్కువగా తల్లులే హాజరైన నేపథ్యంలో ఈసారి తండ్రులు కూడా తప్పనిసరిగా పాల్గొనేలా ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి హాజరయ్యేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మెగా పీటీఎంపై అన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

**తల్లికి వందనం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన ఆధార్ అనుసంధానం, ఎన్‌పీసీఐ ఇన్‌యాక్టివేషన్, బ్యాంకు ఖాతా – ఫోన్ నంబర్ లింకేజీ, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 76 ప్రత్యేక ఆధార్ కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఎంఈఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో సుమారు 2,900 పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యే నేపథ్యంలో అర్హులందరికీ ఒకేసారి ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లీప్ యాప్ వినియోగం తప్పనిసరి**
ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల పర్యవేక్షణ తదితర వివరాలు లీప్ యాప్ ఆధారంగానే సమీక్షించబడుతున్నందున యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మెగా పీటీఎం నాటికి ప్రతి తల్లిదండ్రి మొబైల్‌లో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులు సిద్ధం చేయాలి**
విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో పాటు హెల్త్ కార్డులను కూడా అందించాలని, ఇంకా పూర్తి కాని ఆరోగ్య పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈసారి మెగా పీటీఎంలో రంగవల్లుల పోటీలు, క్రీడా పోటీలు, పునాది అక్షరాస్యత–సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై అవగాహన, ఐఎఫ్‌పీ ప్యానెళ్ల పనితీరు పరిశీలన, విద్యార్థుల కిట్ల పంపిణీ, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

**పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రతపై దృష్టి**
పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిని ఫొటోలతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించాలని, కొనసాగుతున్న మోడల్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం విడుదల చేసే ఏకరీతి మెనూనే అమలు చేయాలని, రాయలసీమ ప్రాంతీయ రుచులకు అనుగుణంగా రూపొందించిన మెనూను పాటించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వంటశాలలు, వరండాలను డీప్ క్లీనింగ్ చేసి ఈగలు, అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆదేశించారు.

**గ్రీన్ పాస్‌పోర్ట్, డోనర్ యాప్‌పై ప్రత్యేక దృష్టి**
పాఠశాలల్లో నాటిన మొక్కలకు సంబంధించిన గ్రీన్ పాస్‌పోర్ట్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారం పెంచేందుకు డోనర్ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విరాళాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. జూలై 24న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా పీటీఎంలో తల్లిదండ్రులకు స్వాగతం, లీప్, డోనర్ యాప్‌ల కోసం హెల్ప్‌డెస్క్‌లు, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల వ్యక్తిగత సమావేశాలు, విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, ఎఫ్ఎల్ఎన్ అంశాలపై చర్చలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యా సామగ్రి ప్రదర్శన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, లీప్ యాప్ ప్రదర్శన, డోనర్ యాప్ నమోదు, ముఖ్య అతిథుల సందేశాలు, ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజన వడ్డనతో కార్యక్రమాన్ని ముగించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల అభ్యాస నాణ్యతతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

## దళిత వాడల సమస్యలను పరిష్కరించకపోతే
# ఆందోళనలు ఉధృతం చేస్తాం.

-దళితుల కు స్మశానస్థలం లేకపోవడం చాలా దుర్మార్గం.
-దళిత వాడలలో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 16:**
నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో "సామాజిక శంఖారావం"లో భాగంగా పొన్నాపురం, పొన్నాపురం కాలనీలలో దళితవాడలను సందర్శించి అక్కడ ఉన్న ప్రజల సమస్యలు తెలుసుకుని అనంతరం తీవ్రంగా ఉన్న స్మశాన వాటిక సమస్యను చెప్పిన వెంటనే నాయకుల బృందం స్థలం ను సందర్శించి అక్కడి ప్రజలతో 12 మందితో "పొన్నాపురం స్మశాన పోరాట కమిటీ" వేయడం జరిగింది. అదేవిధంగా పొన్నాపురంలో ఉన్న ప్రధాన సమస్యలను ముఖ్యంగా డ్రైనేజీ కాలువలను దళితవాడకు వెళ్లేందుకు రైల్వే గేటు దగ్గర నుంచి ప్రధాన రహదారిని సిమెంట్ రోడ్డు వేయాలని రాబోయే కాలంలో ఈ కమిటీ ద్వారానే పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా అధికారులు చిన్న స్పందించకపోతే ఉద్యమాలు తప్పవని పోరాటాలకు పొన్నాపురం, కాలనీ ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఎం రమేష్ నాయక్ ,వీరితోపాటు బాల హుస్సేన్,వీరసేన, ఉదయ్ కుమార్,భాస్కర్, పొన్నాపురం ప్రజలు బంగారయ్య, గుండయ్య, దేవకుమార్, హరి వీరితోపాటు అక్కడి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల బృందానికి విన్నవించడం జరిగింది.



## నంద్యాలలో ఆధ్యాత్మిక వైభవంగా..
# తొలి ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథయాత్ర.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 16:**
పూరీ జగన్నాథుని రథయాత్రను తలపిస్తూ నంద్యాలలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక వైభవంగా సాగింది. స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ప్రారంభమైన జగన్నాథుడు, బలదేవుడు, సుభద్రా దేవి రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. హరినామ సంకీర్తనలు, భజనలు, గోవింద నామస్మరణతో నంద్యాల వీధులు మార్మోగాయి.రథయాత్ర పద్మావతి నగర్, టీటీడీ రోడ్, జీవీ మాల్, శ్రీనివాస్ సెంటర్, సంజీవ్ నగర్ గేట్ మీదుగా సాగి ఆర్.ఎస్. రోడ్డులోని సౌజన్య కళ్యాణ మండపం వద్ద ముగిసింది. మార్గమధ్యంలో అడుగడుగునా భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు.



శ్రీమాన్ మధురేశ్ ప్రభు నిర్వహించిన 'జగన్నాథ లీల కథ' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారికి 56 రకాల వంటకాలతో మహాభోగం సమర్పించారు. అనంతరం వేలాది మంది భక్తులు నేతి దీప హారతి సమర్పించి, నిర్వాహకులు అందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నంద్యాలలో ఇస్కాన్ శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి స్థల దానం లేదా ఆర్థిక సహాయం అందించాలని ఆలయ ప్రతినిధులు దాతలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం జరిగిన ఆధ్యాత్మిక సభలో వక్తలు శ్రీ జగన్నాథ రథయాత్ర విశిష్టతను వివరించారు. భక్తులు జగన్నాథుని కృపను మూడు విధాలుగా పొందవచ్చని తెలిపారు. రథం వెళ్లే సమయంలో ఎగిరే ధూళి మనపై పడటం, రథ తాడును స్పర్శించడం, భగవంతుని కరుణా కటాక్షం పొందడం ద్వారా జగన్నాథుని అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు.
రామాయణంలో శ్రీరాముడికి అత్యంత ప్రియ భక్తుడిగా హనుమంతుడికి ఉన్న స్థానం మాదిరిగానే, నిస్వార్థంగా భగవంతుని సేవ చేసే భక్తులను భగవంతుడు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాడని చెప్పారు. అనారోగ్యంతో ఉన్న రోగి వద్దకు వైద్యుడే వెళ్లినట్లుగా, ఆలయానికి రాలేని భక్తులకు దర్శనం ఇవ్వడానికి జగన్నాథుడే రథంపై వీధుల్లోకి వస్తాడని వివరించారు. ఆయన దర్శనం వల్ల జన్మ--మృత్యు--జరా--వ్యాధి అనే భవబంధాల నుంచి విముక్తి లభిస్తుందని తెలిపారు.రథంపై కొలువై ఉన్న సుభద్రా దేవి



భక్తులకు సకల శుభాలను ప్రసాదిస్తారని, బలదేవుడు ఆధ్యాత్మిక బలాన్ని అనుగ్రహిస్తారని, జగన్నాథుడు జగత్తుకు నాథుడని, ఈ ముగ్గురి దర్శనం పునర్జన్మ నుంచి విముక్తిని కలిగిస్తుందని వక్తలు పేర్కొన్నారు.ఇస్కాన్ వ్యవస్థాపకాచార్యులు శ్రీల ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద 70 ఏళ్ల వయసులో చేతిలో భగవద్గీత, జపమాలతో అమెరికాకు వెళ్లి కృష్ణ తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారని కొనియాడారు. ఒకప్పుడు ఒడిశాలోని పూరీ నగరానికే పరిమితమైన జగన్నాథ రథయాత్రను నేడు కుల, మతాలకు అతీతంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో ఘనంగా నిర్వహించే స్థాయికి తీసుకురావడంలో శ్రీల ప్రభుపాద విశేష కృషి చేశారని వక్తలు తెలిపారు.